వంటింట్లో యిల్లాలి అందం ఎందుకో అంత మనోహరంగా అనిపిస్తుంది! చూసిన వెంటనే ఆగలేని తమకంతో వెనుకనుంచి వెళ్లి కౌగిలించుకున్నాను. ఆమె గిర్రున వెనక్కు తిరిగి... ''వదలండి'' అంటూ బలవంతంగా విడిపించుకుంది.

''ఏమిటి మరి కొత్త పెళ్ళికొడుకైపోతున్నారు? అవతల పిల్లలున్నారు, మీ అక్కగారున్నారు. ఠక్కున వాళ్ళు వచ్చేస్తే?''

''రారులే.''

''మీకేమిలెండి మగమహారాజు ఏమన్నా అంటారు! ఇదేమన్న లంకంత కొంపా? అసలే ఇరుకిల్లు. పైగా మీ అక్కగారు, ఆమె సైన్యం అందరి బస ఇక్కడే! ఎవరు ఎప్పుడు ఎక్కడికొస్తారో అర్థంకాదు. ఇది ఇల్లో సత్రమో అర్థం కావడంలేదు'' అంటు అక్కడ నుంచి వెళ్లిపోయింది.



# ఇరుకు మనసు

– యం. డి. యస్దాన్

వంటింట్లో యిల్లాలి అందం ఎందుకో అంత మనోహరంగా అనిపిస్తుంది! చూసిన వెంటనే ఆగలేని తమకంతో వెనుకనుంచి వెళ్లి కౌగిలించుకున్నాను. ఆమె గిర్రున వెనక్కు తిరిగి... ''వదలండి'' అంటూ బలవంతంగా విడిపించుకుంది.

''ఏమిటి మరి కొత్త పెళ్ళికొడుకైపోతున్నారు? అవతల పిల్లలున్నారు, మీ అక్కగారున్నారు. ఠక్కున వాళ్ళు వచ్చేస్తే?''

''రారులే.''

''మీకేమిలెండి మగమహారాజు ఏమన్నా అంటారు! ఇదేమన్న లంకంత కొంపా? అసలే ఇరుకిల్లు. పైగా మీ అక్కగారు, ఆమె సైన్యం అందరి బస ఇక్కడే! ఎవరు ఎప్పుడు ఎక్కడికొస్తారో అర్థంకాదు. ఇది ఇల్లో సత్రమో అర్థం కావడంలేదు'' అంటు అక్కడ నుంచి వెళ్లిపోయింది.

లావణ్య మాటలు విని నాకే బాధనిపించింది. మరి అక్కవింటే ఎంత బాధపడుతుంది? నిండు పున్నమి చంద్రుడిలా నుదుటనింత పెద్ద కుంకుమ బొట్టుతో మహలక్ష్మిలా ఉండే అక్క హఠాత్తుగా బావ చనిపోవడంతో నా ఇంటికి రావాల్సి వచ్చింది.

నేను తప్ప ముందు వెనుక ఎవ్వరు లేని అక్కను, ఆమె పిల్లలను తీసుకొచ్చి మా ఇంట్లో పెట్టుకున్నాను. అక్క రానంది, తన కష్టాలేమిటో తను పడతానంది. నేను ఒప్పుకోలేదు. పట్టుబట్టి ఆమెను, పిల్లలను మా ఇంటికి పిలుచుకొచ్చాను.

ఆమె ఇక్కడే జీవితాంతం ఉండడం లావణ్యకు ఇష్టములేదు. ''మీకొచ్చే జీతముతో మనం మన పిల్లలం హాయిగా ఉండొచ్చు. ఇక వాళ్ళు కూడ వస్తే మన జీవితాలు భారమయిపోతాయి ఆలోచించండి. మీ అక్కగారొక్కరే ఉంటే ఫరవాలేదు. ఆమెకు ఒక కొడుకు, ఇద్దరు కూతుళ్ళు. ఆ అబ్బాయి చదువు, అమ్మాయిల పెళ్లిళ్ళ బాధ్యతంతా మీ నెత్తి మీదే పడుతుంది. అది మనకు తలకు మించిన భారమౌతుంది'' అంటుంది లావణ్య.

లావణ్య అంటున్నదీ నిజమే. కాని అక్కంటే ఆమె అందరి అక్కలాంటి అక్కకాదు. నాకు తల్లికంటే ఎక్కువ మా అక్క! నాకు ఊహ తెలిసేటప్పటికే మా అమ్మ చనిపోయింది. నాన్న రెండో పెళ్ళి చేసుకున్నాడు. ఆ వచ్చినామె ఆయనకు భార్య అయిందే కాని మాకు తల్లి కాలేకపోయింది. అలాంటి సమయంలో తనే తల్లై నన్ను పెంచింది మా అక్క.

వయసులో నాకంటే ఎనిమిదేళ్ళు పెద్దదయిన అక్క ఉదయాన్నే నన్ను నిద్ర లేపడం, స్నానం చేయించి బట్టలు తొడిగి టిఫిన్ తినిపించి స్కూల్‌కు పంపడం దగ్గర నుంచి అన్నీ ఎంతో నేర్పుగా చేసేది! ఎప్పుడన్నా నాకు ఒళ్ళు బాగోకపోతే... నిద్రాహారాలు మాని శ్రద్ధగా నా ఆలన, పాలన చేస్తున్న అక్కను చూసి ఇరుగు పొరుగువారు నివ్వెరపోయేవారు. కట్నం తక్కువన్న నెపంతో పెద్దగా సంపాదన, ముందూ వెనుకా ఎవ్వరు లేని వ్యక్తికిచ్చి అక్క పెళ్ళి జరిపించింది పిన్ని. పెళ్లై కొత్త కాపురానికి బావతో కలిసి వెళుతున్న అక్క కాళ్ళకు చుట్టుకొని ''నేను నీతో వస్తానక్కా'' అంటు ఏడ్చేశాను.

అక్క కూడా నన్ను చుట్టుకొని ఎడ్వడం మొదలుపెట్టింది. పిన్ని, నాన్న నన్ను బుజ్జగించినా, భయపెట్టినా నాపట్టు వీడలేదు. నేను అక్కతో వెళతానంటూ మారం చేశాను. చివరికి బావ ఏమనుకున్నాడో ఏమో ''పోనీలేండి పసివాడు ముచ్చటపడుతున్నాడు. పంపించండి. కొన్నాళ్ళు మాతో ఉంటాడు'' అనడంతో ఆనందంగా అక్కతో వెళ్ళాను. నేను అలా వెళ్ళడం వెళ్ళడం నా పెళ్ళి జరిగేవరకూ అక్కబావల



## గొప్పలు!

''ఏమండీ, పులిహోర, పాయసం, గుత్తి వంకాయకూర, మామిడికాయ పప్పు, గెడ్డ పెరుగు రడీ. భోజనానికి రండి.'' అంది పద్మ.

''ఇవన్నీ ఎప్పుడు చేశావు?'' అన్నాడా భర్త ఆశ్చర్యంగా.

''ఉష్, నెమ్మది. అవన్నీ నేను చేయలేదు. ఇందాకట్నించీ పక్కింటామె మన మాటలు వింటోంది.''

## మోడ్రన్ డ్రెస్!

''బాగా టైట్‌గా వుండే ఈ మాడరన్ డ్రెస్ వేసుకుంటే నా బ్లడ్ సర్క్యులేషన్ ఏమైనా ఎఫెక్ట్ అవుతుందా మమ్మీ.'' మురిపెంగా అడిగింది కూతురు.

''నీ బ్లడ్ సర్క్యులేషన్ ఏమోగాని నీకాలేజీ కుర్రాళ్ళ బ్లడ్ సర్క్యులేషన్ మాత్రం అమాంతం పెరిగిపోతుంది'' అసలు సంగతి వివరించింది తల్లి.

- పి.నాగభూషణం (రాజమండ్రి)

## ప్రేమ

''మన ప్రేమ వివాహానికి మీ నాన్నే పెద్ద అడ్డంకులు సృష్టిస్తాడని చెప్పాను. అదే నిజం అయింది'' నిష్ఠూరంగా అన్నాడు నితీష్.

''మానాన్నగారేం చేశారు?'' వర్రీ అవుతూ అడిగింది వనజ.

''మీనాన్న మన పెళ్ళికి అస్సలు కట్నం ఇవ్వనంటున్నాడు.'' అసలు విషయం చెప్పాడు నితీష్.

- పి.సరోజ (రాజమండ్రి)

తోనే ఉన్నాను!

అక్కలాగే బావ కూడా చాలా మంచివాడు కావడం నిజంగా నా అదృష్టమే! వారికి ముగ్గురు పిల్లలు పుట్టినా నామీద వారికున్న ప్రేమ ఇసుమంత కూడా తగ్గలేదు. నన్ను బాగా చదివించారు. మంచి ఉద్యోగం ఇప్పించారు. చక్కని అమ్మాయిని చూసి పెళ్లిచేసి, నేను వద్దంటున్నా వినకుండా నాచేత వేరు కాపురం పెట్టించారు.

నాకు పెళ్లై అయిదేళ్ళు అయింది. రత్నాల్లాంటి ఇద్దరు పిల్లలు పుట్టారు. బంగారంలాంటి భార్య, దేవత ల్లాంటి అక్కా బావలున్నారు. అనుకుంటూ మురిసిపోయేవాడ్ని. కాని, ఏ దురదృష్టం వెంటాడిందో తెలియదు 'హార్ట్‌అటాక్' అనే చిన్న పేరుతో బావ సుదూర తీరాలకు వెళ్లిపోయాడు. అక్క, పిల్లల కోసం దుఃఖాన్ని తప్ప మరేమి మిగల్చలేదతను. నాకోసం అంతగా పాటుబడిన అక్కను ఇప్పుడాదు కోవడం నా బాధ్యతకాదా?

కాని ఈ విషయంలో మాత్రం నా అర్ధాంగి నన్ను అర్థం చేసుకోవడంలేదు. ''సంపాదన తక్కువ, తినేవాళ్ళు ఎక్కువ. ఇరుకింట్లో యింతమందా..?'' అంటు చీటికీ మాటికీ చిరాకు పడుతుంటుంది.


ఆమె మంచిదో, చెడ్డదో, అమాయకురాలో, అసాధ్యురాలో ఒక్కోసారి నాకే అర్థంకాదు. అక్క పెద్దకొడుకు పవన్ పదో తరగతి చదువుతున్నాడు. వాడు ప్రయోజకుడై నాల్గు రాళ్ళు సంపాదించే వరకు ఓపికపట్టు. ఆ తరువాత వాళ్ళ బ్రతుకేదో వాళ్ళు బ్రతుకుతారు. అంటాను నేను.

లావణ్యకు ఆమాత్రం చేయడం కూడా ఇష్టంలేదు. రాత్రి దీనిగురించే లావణ్యతో తగాద జరిగింది.

బాబు టివిలో కార్టూన్ షో చూస్తుంటే పవన్ వచ్చి క్రికెట్ మ్యాచ్ పెట్టుకున్నాడంట. బాబు కార్టూన్ షో పెట్టమంటూ అల్లరి చేస్తే పవన్ బాబును ఓదెబ్బ వేశాడుట.

ఇక లావణ్య మాటలు వినలేక నా చెవులు దిమ్మదిరిగిపోయాయి. ''నా ఇంట్లో నా పిల్లలకే స్వతంత్రం లేదా? గాడిదలా ఉన్నాడు. మాది తింటూ మా పిల్లల మీదే చేయి చేసుకుంటాడా? నేనే బాబు ఎంత అల్లరి చేసినా ఒక్కమాట అనను. కొట్టడానికి వాడెవడు?'' నామీద విరుచుకు పడింది!

''లావణ్యా, వాళ్ళు దుఃఖంలో వున్నారు. ఆశ్రయం లేక మనింట్లో ఉన్నారు. కష్టాల్లో ఉన్న మనిషి హృదయం చాల సున్నితంగా ఉంటుంది. కాబట్టి కొంచం సర్దుకో. వాళ్ళు ఏమన్నా చేసినా నువ్వు మన పిల్లలకే సర్ది చెప్పు. అక్కతో, పిల్లలతో కొంచెం స్నేహంగా, సౌమ్యంగా ఉండు. అప్పుడు వారికి సెక్యూర్డ్ ఫీలింగ్ కలుగుతుంది. వాళ్ళ తప్పులను పెద్దమనసుతో క్షమించి మంచి మనసుతో, ఆత్మీయతతో ఉండు'' అన్నాను.




''ఆ ఆత్మీయత ఏమిటో మీరు కురిపించుకోండి. నా ఇంట్లో వచ్చిఉండి నా పిల్లలనే కొడుతుంటే నేను చూస్తూ వూరుకోను'' అంది విసురుగా.

''లావణ్య! నువ్వు నీ తరుపు నుంచి మాత్రమే ఆలోచిస్తున్నావు. కాస్త వాళ్ళ తరపు నుంచి కూడా ఆలోచించు. అక్క స్థానంలో నువ్వే ఉంటే నీ తమ్ముడింట్లోనే అన్న ఇంట్లోనే ఈవిధంగా మాటలు పడాల్సివస్తే నీ మనసు ఎంతగా విల విలలాడుతుందో ఊహించుకో. సిరి ఉన్నప్పుడు రాసుకొని పూసుకొని ఉండడంకాదు, బంధుత్వమంటే. కష్టాల్లో ఆదుకోవడమే అసలైన రిలేషన్‌షిప్.''

''మీరు ఎన్నైనా చెప్పండి నాకు నాపిల్లలు, వారి సంతోషం, నాసంసారమే ముఖ్యం. అందుకు మీరు నన్నే స్వార్థపరురాలంటూ బిరుదులిచ్చినా ఫరవాలేదు. రేపటి నుంచి నా పిల్లలను ఎవరన్నా ఏమన్నా అంటే తాడో పేడో తేల్చుకుంటాను'' అంటూ అటు తిరిగి పడుకుంది.

నేను దీర్ఘంగా నిట్టూర్చి కళ్ళు మూసుకున్నాను.

• • •

మరుసటిరోజు అగ్నిలో ఆజ్యం పోసినట్టు లావణ్య తల్లి వచ్చింది. అమ్మను చూస్తే మరింత రెచ్చిపోయేరకం లావణ్య. తల్లిని చూసిన ఆనందమో మరేమో ఆరోజు లావణ్య మరింత అందంగా కనిపించింది.

ఆరోజు రాత్రి ఆమెను కౌగిలిలో బంధిస్తూ ఆమాటే అన్నాను. ఆమె నన్ను మరింతగా హత్తుకుంటూ... ''ఏవండి రేపు అమ్మ అన్నయ్య ఇంటికి వెళ్ళొద్దామంటుంది మరి. వెళ్ళనా?'' అడిగింది.

పాలశంఖం లాంటి ఆమె మెడపై సున్నితంగా నా పెదాలతో రాస్తు ''వెళ్ళు'' మత్తుగా అన్నాను నేను.

''అయితే రేపు నాకొక పట్టుచీర కొనివ్వరూ?'' గోముగా అడిగింది.

ఏదడిగినా కాదనలేని క్షణాలవి! ''తెస్తాన్లే'' అంటు ఆమెను పూర్తిగా ఆక్రమించుకున్నాను.

• • •

ఉదయం ఆఫీసుకు బయలుదేరబోతుంటే...

''ఏవండీ ఆఫీసు నుంచి కొంచం త్వరగా రండి. చీర తేవడం మరచిపోవద్దు.''

లావణ్య అన్న చివరి మాటకు పిడుగుపడినట్టు అదిరిపడ్డాను నేను. రాత్రి 'ఆ' బలహీన క్షణంలో 'ఓకే' అనేశాను కాని, ప్రస్తుతానికి నాదగ్గర డబ్బుల్లేవు. సరే ఇక బ్యాంక్ నుంచి డ్రా చేయవల్సిందే అనుకొంటూ బ్యాంక్‌వైపు కదిలాను.

• • •

బ్యాంకు నుంచి ఉన్న కొద్దిమొత్తం డబ్బులు తీసుకొని వస్తుంటే ఆదారిలో ఒక స్కూటర్ మెకానిక్ షాపుపై పడింది నా దృష్టి. అక్కడ పవన్ స్కూటర్ రిమ్ములు గుడ్డతో తుడుస్తు న్నాడు! ముందు వాడని అనుకోలేదు నేను. వాడి బట్టలు చూసి గుర్తుపట్టి పరిశీలనగా చూస్తే కాని అర్థంకాలేదు నాకు వాడేనని.

'వాడ్ని అలాచూసి కడుపుమండిపోయింది నాకు. ఆపాపు లోకి వెళ్ళి వాడ్ని చెక్కా పట్టుకొని పైకిలేపి ''స్కూల్‌కు వెళ్ళ కుండా ఇదేంపన్రా వెధవా?'' అంటు చెంప మీద లాగి ఒక్క టిచ్చాను.

నన్ను చూడగానే భయంతో ఒణికిపోయిన వాడు కొట్టగానే ఏడ్చేశాడు. ''చెప్పరా రాస్కెల్ నీకీ పని చేయాల్సినవసరమే మొచ్చింది? బుద్ధిగా చదువుకోకుండా ఈవెధవ వేషాలే మిటి? నీ మీదే ఆశలు పెట్టుకొని బ్రతుకుతున్న అక్కకు ఈ విషయం తెలిస్తే ఇంకేమన్న ఉందా? అక్క ఎంత బాధపడు తుందో ఆలోచించావా?''

వాడు తల దించుకొని ఏడుస్తూ.. ''మరేం చేయను మావయ్యా. స్కూల్‌కి వెళ్ళాలంటే మంచి యూనిఫామ్స్ లేవు. టెస్ట్‌బుక్స్, గైడ్స్, నోట్స్ కూడ మంచివిలేవు. అమ్మతో చెబితే ఉన్నవాటితోనే ఎలాగో సర్దుకో.. అన్నీ మామయ్య చేయాలంటే ఎక్కడి నుంచితెస్తాడు? అంటుంది. పోనీ అలాగే చదువుకుందామన్నా ఈమధ్య కళ్ళు మసగ్గా కనిపిస్తు న్నాయి మామయ్య'' అన్నాడు.

అప్పటివరకు వాడిమీదున్న కోపమంతా వాడి మాటలు విని జాలిగా మారింది! నా ఆవేశానికి నేనే సిగ్గుపడుతూ... ''పదా వెళ్దాం'' అంటూ నేరుగా ఐ స్పెషలిస్ట్ దగ్గరకు తీసు కెళ్ళాను. డాక్టరు వాడ్ని చెకప్ చేసేలోపు ఆఫీసుకి ఫోన్‌చేసి ఆలస్యంగా వస్తానని చెప్పాను.

పవన్‌కు కంటి అద్దాలు వాడమని వ్రాసిచ్చారు. ఆప్టికల్ షాపుకెళ్ళి అవి తీసుకొని, అద్దాలు ఇప్పించి షోరూమ్‌లో యూనిఫామ్స్ తీసుకొని టైలరు దగ్గర కుట్టమనిచ్చి అక్కడి నుంచి వాడికి కావాల్సిన స్టడీ మెటీరియల్ ఇప్పించి స్కూల్‌కి తీసుకెళ్ళి వాళ్ళ హెడ్‌మాస్టర్‌తో మాట్లాడి స్కూల్‌లో వదిలి వస్తుంటే వాడు పరిగెత్తుకుంటు మళ్ళీ నావద్దకు వచ్చి 'థాంక్స్ మావయ్యా' అన్నాడు కన్నీళ్ళతో.

నేను వాడి తలమీద చేయివేసి నిమిరి, తృప్తిగా నిట్టూర్చి అక్కడ నుంచి వచ్చేశాను.

• • •

సాయంత్రం వట్టి చేతులతో ఇంటికెళ్ళిన నన్ను చూసి లావణ్య అగ్గిమీద గుగ్గిలమైంది!

''సారీ లావణ్యా! సమయానికి డబ్బులందలేదు. ఎలాగో ఈసారికి సర్దుకో. త్వరలోనే మంచిచీర తెచ్చిస్తాను'' అన్నాను. సరిగ్గా అప్పుడే అక్క చిన్నకూతురు చిట్టి పరిగెత్తు కుంటు నాదగ్గరకు వచ్చి ''మావయ్యా.. మావయ్యా.. అన్న య్యకు అద్దాలు, కొత్తబట్టలు, పుస్తకాలు అన్నీ కొనిచ్చావట కదా? నాకూ కొనీవూ?'' అమాయకంగా అడిగింది.

లావణ్య మండిపడుతూ నావేపు చూసింది. నేను తప్పుచే సినట్టు తల వంచుకున్నాను. ఇక మొదలెట్టింది-

''కట్టుకున్నదాన్ని అడక్క అడక్క ఒక్క చీర అడిగితే కాదని మేనల్లుడికి ఇవన్నీ ఇప్పిస్తారా? మీకు నాకంటే, మన పిల్లలకంటే వాళ్ళంటేనే ఎక్కువ ప్రేముంది. అలాంటప్పుడు నేనిక్కడ ఉండటం దేనికి? వాళ్ళతోనే ఉండండి. అక్కకోసం, ఆమె పిల్లలకోసం ఆలినీ, పిల్లల్నీ వదులుకున్న త్యాగమూ ర్తని గొప్ప పేరు సంపాదించుకోండి. లేదా వాళ్ళు వద్దనుకు న్నప్పుడే మా దగ్గరకు రండి.''

అంటూ పిల్లలను పిలుచుకొని లావణ్య వాళ్ళమ్మతో వెళ్లిపో యింది. నేనెంత బ్రతిమాలినా ఆమె మూర్ఖత్వం ముందు నా మాటలు పనిచేయలేదు. పైగా ఆమెకు తోడు ఆమె తల్లి ఉంది. 'సమయానికి అక్క ఇంట్లో లేకపోవడం మంచిద యింది' అనుకుంటూ ఇప్పుడు జరిగిందంతా అక్కతో చెప్పొద్దని పిల్లలతో చెప్పి నేను బయటకెళ్ళిపోయాను.

లావణ్య అలా వెళ్ళిపోయినందుకు నేనేమీ బాధపడలేదు. అక్కడామె రెండురోజులు కంటే ఎక్కువ ఉండలేదు. వచ్చే స్తుంది. అదే నా ధైర్యం.

• • •

రాత్రి నేను తిరిగొచ్చేటప్పటికి ఇల్లంతా చీకటిగా ఉంది. లైట్లు వేసి 'అక్క పిల్లలు ఎక్కడికెళ్ళారబ్బా' అనుకుంటూ ఇల్లంతా వెతికాను. ఎక్కడా అక్క, పిల్లల జాడ లేదు. అక్క గదిలో టేబుల్‌మీద తెల్లని కాగితం-

ఆత్రంగా అందుకున్నాను.

''తమ్ముడూ! నామీద నీకెంత ప్రేముందో నాకు తెలుసు. ఆ ప్రేమవల్ల నీ కాపురంలో కలతలు రావడం నాకిష్టంలేదు.

నామూలంగా అన్యోన్యంగా ఉండే మీ దంపతులు పోట్లా డుకోవడం భావ్యంకాదు. లావణ్య చెబుతున్నదాంట్లో తప్పే మీలేదు. ప్రతి ఇల్లాలూ తన భర్త సంపాదన, ప్రేమ తనకు తన పిల్లలకు మాత్రమే చెందాలని ఆశిస్తుంది. తను చెబుతు న్నది అదే.

నువ్వు చెప్పొద్దన్నా పిల్లలు నాతో అంతా చెప్పారు. నువ్వు నాదిగులు పెట్టుకోవద్దు. నన్ను వెతికే ప్రయత్నం చేయ వద్దు. నేను నా పిల్లలతో ఎక్కడో కష్టపడి బ్రతికేయగలను.

నీకు తెలుసుకదా! నీ అక్క ధైర్యం. చిన్నప్పటి నుంచీ సమ స్యలతో పోరాడటం నేర్చుకున్నాను. ఒకరిపై భారమై జీవితా న్నీడ్చడం నాకిష్టంలేదు. పైగా ఈ ఇరుకింట్లో నేను ఇమడలే కున్నాను. నామీద నీకేమాత్రం గౌరవం ఉన్నా వెంటనే వెళ్ళి లావణ్యను, పిల్లలను పిలుచుకొచ్చుకో.

ఎప్పటికీ కనిపించని నీ అక్క.

నమ్మబుద్ధి కాలేదునాకు. ఉత్తరాన్ని మళ్ళీ మళ్ళీ చది వాను. భోరున ఏడ్చేశాను. ''ఎంతపని చేశావక్కా. ప్రాణంలా పెంచిన తమ్ముడ్ని వదిలి వెళ్ళేందుకు నీ మనసెలా ఒప్పింది? ఇరుకింట్లో ఇమడలేకపోయావా? ఇరుకు ఈ ఇల్లు కాదక్కా, లావణ్య మనసు.''

అలా ఎంతసేపు ఆలోచించుకుంటూ ఏడుస్తూ కూర్చు న్నానో తెలియదు. నా చెక్కిలి నుంచి జారు తున్న కన్నీటి చుక్క ఒక్కక్షణం ఆగి- 'మిత్రమా అక్క ఎక్క డికీ వెళ్ళలేదు. ఎప్ప టికీ నీ మనసులోనే ఉంటుంది. నీ మదిలో పదిలమైన ఆమెను నీనుంచి గెంటడం ఎవ రివల్లా కాదు' అంది.

★

## ఒంటికంటితో పోరాడిన క్రికెట్ వీరులు

చిన్నవాళ్ళనుంచీ పెద్దవారివరకూ ఎక్కువమం దిని అలరించే క్రీడ 'క్రికెట్'. బెట్టింగ్‌లు, మ్యాచ్ ఫిక్సింగ్‌ల పుణ్యమా అని ఎక్కువమంది నోళ్ళల్లో నానుతోంది. బౌలింగ్, బ్యాటింగ్, కేచ్ లలో ప్రపంచ రికార్డులను కాసేపు పక్కన పెడితే ముగ్గురు క్రీడాకారులు ఒంటి కంటితో ఈ క్రీడలో పాల్గొనడం విశేషంగా చెప్పవచ్చు. రంజి త్‌సింగ్‌జీ, టైగర్ పటౌడీ, కోలిన్‌మిల్ బాన్‌లు ప్రమాదవశాత్తు ఒక కన్ను పోగొట్టుకున్నా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో పాల్గొన్నారు. నిజంగా ఇది రికార్డు కాదంటారా?

## జపాన్‌లో మహిళల అసమానత!

సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశంగా పేరు ప్రఖ్యాతులు పొందిన జపాన్‌లో పురుషులు నానా టికీ సౌకర్యాలు పొందుతుంటే మహిళల్లో మాత్రం అసమానత హెచ్చు మీరుతోంది. టోక్యో ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. మహిళలతో పోల్చి చూస్తే పురుషులు సంఘంలో గౌరవ మర్యాదలు అధి కంగా పొందుతున్నారని తేలింది. సర్వేలో 76.7 శాతం మంది ఈ విషయం చెప్పారు. 45 శాతం మంది- స్త్రీలపట్ల అసమానత, చిన్నచూపు జపాన్ చట్టంలోనూ, సంఘంలోనూ ఎక్కువ కనిపిస్తోందని స్పష్టం చేశారు. పిల్లల్ని పెంచడం కోసం ఉద్యోగాలను వదులుకుంటున్న మహి ళల సంఖ్య అధికం కావడం ఈ అభిప్రాయా లకు ఊతమిస్తోంది.

-పల్లవి

